# శరత్ చెప్పిన కథలు

తెనిగింపు—సాంబశివరావ్ బాబ్జీ

# అత్తా కోడళ్ళ పోరు



సామ్తాబేడ్‌లో జరిగిన సంగతిది. ప్రతి రోజులాగే వతనగా శరత్ బాబు ఆవేళ సాయంకాలంకూడా అలా షికారుకని వెళ్తూ వాళ్ళక్కయ్యగారింటికి చేరుకున్నాడు.

ఆయన వొచ్చాడంటే కమ్మకమ్మని కథలెన్నెన్నో చెప్తాడని ఆ చుట్టుపక్కల వాళ్ళందరికీ ఓ మంచి నమ్మకం. ఈ అపేక్ష కొద్దీ ముఖ్యంగా ఆ గల్లీలో వుండే ఆడంగులు చాలామంది కాస్త పెంద్రాళే అనిలా దేవిగారింటికొచ్చి కూచున్నారు. అలా వొచ్చినవాళ్ళలో కన్యలూ—శ్రీమతులూ—ముసలి-ముతకా అందరూ వున్నారు. యువతీమణులంతా ఓవారను కూచున్నారు. మరో వేపు కాస్త పెద్దకాలంవాళ్ళు చతికిలపడ్డారు. ఆ ఆడపటాలంలో అత్తలు కొందరూ—కోడళ్ళు కొందరూ—తల్లులు కొందరూ—పిల్లలు కొందరూ వున్నారు. ఒకరో, ఇద్దరో మగరాయుళ్ళుకూడా దూరంగా ఓ మూల కూచున్నారు.

అంతలో, కొద్దో గొప్పో చదువుకున్న ఓ కోడలమ్మ ఏదో చిన్న వుపన్యాసం రాసుకొచ్చి గబుక్కున లేచి 'బస్తీమే సవాల్' అన్నటుగా అందరి మధ్యా చదివి చక్కా కూచుంది.

'అదేమిటో' అంటే శరత్ బాబుకో విజ్ఞాపన "ఆడవాళ్ళు యెదుర్కునే అనేక సమస్యల గురించి మీ రచనల్లో యెంతో సానుభూతితో—తఫిసీలుగా తర్జన భర్జన అయితే చేశారుగాని, రోజూ అత్తలు పెట్టే ఆగళ్ళతో అంతులేని అవస్థల పాలవుతూన్న అన్నం-పున్నెం యెరగని అమాయకులైన కోడళ్ళ ప్రస్తావనమాత్రం ఆవగింజంతయినా దేంట్లోనూ యెత్తుకోలేదు. ఇలాంటి అరణ్యా-రోదన్యా ప్రత్యేకంగా బెంగాలీ వాళ్ళ యిళ్ళల్లో తరుచు జరుగుతూంటాయి. ఆ ఆడకూతుళ్లు పడే ఆవేదన అంతా ఇంతా అనుకున్నారా?—అంత నిర్లక్ష్యంగా వొదిలి పారెయ్యాల్సిన విషయమా యిది?—అందుకని దీన్ని గురించే మీ రీవేళ మాట్లాడాలి"— ఇదీ ఆ విజ్ఞాపన తాలూకు సారాంశం.

ఇదంతా ఆలకించినమీదట శరత్ ఉగ్రుడవ్వాడుగదా,—"అవును నిజమే—ఇలాంటి కయ్యాలమారి అత్తలు చాలామంది నా దృష్టిలోకి రాకపోలేదు. సరే, అలాగే కానివ్వండి. వేళ మీకో గయ్యాళిగంప కథ చెబుతా వినండి."—

ఈమాట కాస్తా వినేప్పటికి, గుడిమీద బొమ్మలల్లే ఆ కూటంలో కూచున్న అత్తగార్లందరికీ తలకొట్టేసి, ప్రాణం గుక్కురుమని, గుండె నోట్లోకొచ్చినంత పనయింది. అయినా యేం చేస్తారు? కిక్కురుమనకుండా కల్లగొట్టిన రాళ్ళలా కిసక్కుండా కూచుండిపోయారు. ఇకా అక్కడున్న కోడళ్ళంతా కోడె తాచుల్లా అత్తగార్లవేపు కొరకొరా చూట్టం మొదలెట్టారు. వాళ్ళ కరికొలిమంట నెత్తికెక్క తేనెపట్టుల్లాగ రేగిపోయారు.

"అయితే యిదేదో కట్టుకథనుకునేరు సుమండీ—అచ్చ-కళ్ళముందర ఖచ్చితంగా జరిగిన కథ" అంటూ శరత్ బాబు ఆ కథనిలా ఆరంభించాడు.

"ఆ రోజుల్లో నేను శివపురంలో వుంటూండేవాణ్ణి. నేవున్న యింటిచుట్టూ పెద్ద ప్రహారీగోడ వుండేది. అది మనిషెత్తు గోడ— ఆ గోడ కవతల మరో యిల్లుండేది. ఆ యింట్లోనే ఓ అత్తగారున్నారు. ఆవిడకిహ పొద్దుటని లేదు. సాయంత్రమని లేదు. ముప్పొద్దులా ఒకటే పాట!—కోడల్ని కొరుక్కుతింటూ కూచోడం;— వొట్టి కిరాతపు జన్మ—బ్రహ్మదేవుడా మహాతల్లి నాలిక్క మిరపకాయలు రాశాడో యేమిటో మరి, యిరవై నాలుగంటలూ యేదో ఒకటి కోడలిపైన గొణుగుతూ, సణుగుతూనే వుండేది.

పొద్దుట పక్కమీంచి అక్షమని లేచి లేవటం తడవు. ఆ వేపునుంచి తిట్లబాణాలు తయారు. 'అయ్యో. అబ్బో నీ తాడు తెగా—నిందగలెయ్యా— నీ కేం పొయ్యేకాలమే— వుందు నీపొగరణుసా— నీకమ్మవాగ రాను. నీ కడుపుమాడా. నీ గుబ్బమాడ— నీ పళ్ళు పీక— నీ కళ్ళుపేల— నీ గోళ్ళురాల— కొంప ముచ్చా—కోతిముండా—నిన్ను పాతెయ్యా—నిన్ను పాతరెయ్యా— ఛీ, ఫో— సిగ్గులేందానా?" — ఇలా ఒకటికాదు. వందలూ, వేలూ తిట్లు ధాన్యం మరలో వూక రాలిపోయేట్టు ఆ అత్తగారి నోటివెంట అనూంతంగా, ఆశువిత్వంలాగ, గుక్క తిప్పుకోకుండా వొచ్చేస్తూంటాయి. తిట్టుతిట్టుకూ ఆ విడకి చిన్నప్పట్నుంచీ మహాసాధ్యసులా వుంది. అయినా గమ్మత్తేమిటంటే, అత్తగారు రెగటి చెడ్డలా మహా మహా గుమ్మడు చే యిలాంటి నూటొక్కటీ మాటలంటూ— తీగలాంటి తిట్టు తిడుతూ యెంతలా అరుస్తున్నా, పాపం ఆ కోడలు లెంత వెర్రిబాగులదో గాని ఒక్క మాటంటే ఒక్క మాటయినా పలికెత్తు మాటఅనటం యెన్నడూ యెరగదుగదా!

ఒక్కొక్కప్పుడు నాలో నేనే కుంజాటన పడిపోతూ అనుకునేవాణ్ణి:—" అయ్యో పాపం. గంగిగోవులాంటి ఆ మహాయిల్లాల్ని ఆ గయ్యాళిగంప యిన్ని ఆరళ్లు పెడ్తూంది! ఎదరకేం, చాటుకెళ్తేనేం, ఏ మాటకా మాటే చెప్పుకోవాలి. పాపం ఆ కోడలు లేయింటిఆడకూతురోగాని యీ బ్రహ్మరాక్షసి పంజాలో యిరుక్కుంది. అయినా యేదో అనుకుంటూంది గాని ఆ అత్త వెయ్యేళ్లు తలకిందులా బొటనవేలిమీద తపసు చేసేమాత్రం దొరుకుతుందా యిలాంటి మేలిమి బంగారంలాంటి కోడలు!— సాక్షాత్తూ ఆ సావిత్రీదేవేగదా!—ఆ మహాలక్ష్మిని చూస్తే వేళ అన్నం, నీళ్లూ కావాలా?—అంత వుత్తమురాలు. అయినా ఆమె మొగుడేం మొగాడంటాను! చచ్చు

(43 వ పేజీ చూడండి)

ప్రేక్షకుల్లో కుర్చీ గేదెలనుజూచి ర్యాండు వాళ్ళు చెరోప్రక్కకు వత్తిగిల్లారు.

అంకముముందు తొలగించే 'కర్టెను'లా ర్యాండువాళ్ళు తప్పుకోగా- రంగస్థలంపై ఉన్న నటుడొక్క ప్రేక్షకుల్ని చూచే సదవకాశము లభించినట్టు- రామబాణాల్లా దూసుకొచ్చేస్తున్న గేదెలను అశ్వారూఢులైన కౌరవులుజూచి- గాలి విసురుకు గడ్డిమేటుల్లా పడి- కళ్లు తిమ్మిరెక్కి- స్పృహతప్పి పడిపోయారు.

తోకేలును జూచిన గొర్రెల గుంపులా- రమారమి వందగుడ్డాలు చెల్లా చెదరయిపోయాయి. రెప్పపాటులో జరిగిపోయిందిదంతా.

మళ్ళీ కొన్ని ఓట్లు పేల్చారు. ఇక్కడ జరిగేది, ఆ పేల్చేవారికి కనిపించదుగా! ఎదుటి గందరగోళం చూచి—వెనుకనుంచి వస్తున్న మందుగుండు ప్రేలుడు శబ్దానికి— మరీ జడిసిపోయి, 'వెనుదిరిగి పోవటం వీరోచితలక్షణం కాదని' అనుకొన్న వీరులు—సంబరంవేసే పరుగు లంఘించాయా గేదెలు—అరేబియా గుర్రాల్లా.

"ఏం గున్నయ్యా! ఎవరైనా గేదెల పందాలేశారట్రా!?" చావిట్లోకి గెంతేసి అన్నాడు కరణం. "నిజమే నేమో బాబయ్యా!" శ్రుతి కలిపాడు పాలేరు. హరిదాసు—హాయముల వంగారు చూచి 'హర హర' అంటూ పరుగు తీశాడు, పంచదీప- యజ్ఞశాలలో ప్రవేశించిన ప్రమథగణాల్ని చూచిన దక్షప్రజాపతిలా.

వెనుకఉన్న రథాలు (బండ్లు) చుక్కాని లేనిపడవల్లా సుళ్ళు తిరిగాయి.

"చచ్చాము బాబోయ్" అంటూ వేదికలో బీటలు వేసిన పంట పొలాల్లా నోళ్ళు తెరచి—అరిచారు, వేషధారులు. శ్వాసగతిన్ని తుప్పలా కూలి పోయారు నటకులు.

కెవ్వుమన్నారు బలయాంద్రుడు. నత్తగుల్లలా కుదించుకు పోయారు. కొందరు తొలి బహుమానము పొందుదామని పరుగు పందెంలో పరుగిడే మగరాయుళ్ల మాదిరి తలోకవైపు దౌడు తీశారు. ఇదే తరుణమన్నట్టు—రసికులు కొందరు సాగుతున్న ఉద్యమానికి మధ్య దాపురించిన అభివృద్ధి నిరోధక శక్తుల్లా వాళ్ళను ఢీ కొంటున్నారు. కోయవాండ్రు తరయ్ తయ్ మంటు కాకుల్లా ఎగిరిపోయారు.

సంబరాన్ని చీల్చి దూసుకొచ్చే తన సహచరులను, మహిషము శాంతంగా చూచింది. "తప్పుకోండి! నేనూ వస్తున్నా" అన్నట్లు ఒక్క దూకు దూకింది. ఆ ఊపుతో—మన యముడు—కుమార సంభవములోని, యముడువలె—ఆ దున్నపోతు మీద వ్రేలాడుతున్నాడు.

ఇక...సంబరాన్ని సంబరపడుతూ చూచే ప్రజలు భయంతో—తామరాకుపైనపడ్డ నీటి బొట్లలా వారి కండ్లు అల్లలాడి స్థానభ్రంశం పొంది—కంటి గుడ్లు రాలిపడిపోతున్నాయేమో! అనిపించింది. వాళ్ళ ప్రాణాలు పైపైనే గాలిలో షికారుకు బయలుదేరుతున్నాయేమో! అన్నట్లు స్ఫురించింది. ప్రజలు యిళ్లకి దారితీశారు.

పల్లెప్రజల ఆర్తనాదములు మిన్నంటాయి. మిన్నంటిన శబ్దాల్లో—హరిదాసును దూషించిన వాక్యాలు. శపించిన శాపనశబ్దాలు—నిఘంటువుల్లో కనిపించని 'తిట్లు' పదాలు—ఆడిపోసుకున్న వికృతపు మాటలు—"హరిదాసు ఎంత పని చేశాడ"ని అపార్థం చేసుకున్న పదప్రయోగాలు, కొన్ని...హరిదాసును వెక్కిరిస్తున్నట్లు ప్రతిధ్వనించాయి. ★

# అత్తాకోడళ్ళ పోరు

(13-వ పేజీ తరువాయి)

దద్దమ్మలా వున్నాడు. పెళ్ళాన్ని అంతలా కరివేపాకు వేసినట్టు వేపుకుతింటూంటే కన్నతల్లిని కొంతయినా గదమాయించడే!—అయినా యింతకూ ఆ చేతగాని చవట పన్నాసిమాకలేస్తే మాత్రం ఓపట్టాన ఆ భూతం వింటుంది గనకా!—వాడేఁవయినా తప్పిజారి చెప్పేందుకు వెళ్లాడే అనుకోండి. వాణ్ణికూడా యెడా-పెడా వాలుగంటించి ఓ మూలని కట్టిపడేస్తుంది.

కానీ మనసులో వున్నదేదో మర్మం లేకుండా చెప్పెయ్యాలిగా మరి!—పాపం ఆ యింటి కోడలిపైనీ—ఆమె తాలూకు చేతగాని మొగుడిపైనీ నాకెందుకో మహా జాలీ—దయా పుట్టుకొచ్చింది. ఆ కోడలి వంటి మహాలక్ష్మిదేవి యీ కాలంలో యే మూటికో—కోటికో యొక్కడో వుంటుంది. పొద్దుట లేచింది లగాయితు రాత్రి కన్ను మూసేవరకూ యెన్ని తిట్లూ—యెన్ని చీవాట్లూ!—ఆహాహా—అంతయినా ఆ అమ్మాయి పాపం కిక్కురుమనదుగదా! అంత వోర్పూ- అంతశాంతం ఈ రోజుల్లో వయసులోవున్న యే అమ్మాయి కుంటుంది చెప్పండి. తనేఁవిటో - తన పనిపాటేఁవిటో, అంతే!- పైపెచ్చు అంత గయ్యాళి అత్తగారికి తనే ముద్దకూడు తినిపిస్తుందంటే నమ్మండి. ఆవిడకి అడ్డమైన చాకిరీ చేస్తుంది. ఆహా! అలాటి ఆడకూతురి మొహం చూస్తే చాలు. పుట్టెడు పుణ్యం మూటగట్టుకోవచ్చు. జన్మతరించిపోతుంది."

శరత్ బాబు యీ వెర్రిబాగుల కోడలికథ చెబుతూ చెబుతూ ఆ గుంపులో అత్తా-కోడళ్ళ తాలూకు అవతారాలెలా మారున్నాయో ఓ కంట కనిపెడ్తూనే వున్నాడు. అత్తలంతా ఆముదం తాగిన మొహాలు పెట్టుకుని ఆయన వేపు మింగేస్తామన్నట్టు మహా వుక్రోషంగా చూస్తున్నారు. కోడళ్ళంతా కొత్తెక్కి మొహాలు చేటలంతేసి చేసుకుని, అత్తల్ని పెటుగు జాతినట్టు జాత్తిద్దామా అన్నంత కక్షగా చూస్తున్నారు.

శరత్ బాబు మళ్ళా కథ మొదలెట్టాడు,- "ఆమట్టున ఓహానా ఏఁవయిందీ ముందు వాలో నేనటూ యిటూ పచార్లు చేస్తున్నా. అదే సమయానికల్లా పొరుగింటి అత్తగారు తిట్టడ స్వరాలు తిరగేసి చెవులు గొల్లుమనిపిస్తోంది. 'అయ్యో - నీ పెడసరం బండలు కాను - నీ బడాయి తంపటెయ్యా నీ మొహం యీడ్చా-నా కొడుకుని లోబర్చుకున్న వంగనాచీ"అంటూ ఏక బిగిని ఒహాటే రాపణాగోల! - ఆవేళ పొళ్లెం బాగాలేదు. పొద్దుట లేవగానే రాట్నం కాసేపు వాడికాను.

పాపం ఆ అమాయకురాలిపైని మళ్ళా పిడుగులవర్షం పడటంతో ఆవేళ యేదలా వున్నా ఆ గందరగోళమేఁవిటో స్వయంగా కళ్లారా చూడాలనివుబలాట పడ్డాను. అందుకని పక్కనున్న ప్రహారీగోడవారకెళ్ళి కొన్ని యిటుకల్ని ఒహదానిపై నింకోహటి పేర్చి సింహాదిగా దానిపైకెక్కి నిలబడ్డాను. అలానుంచుని ఆ యింటివేపు మొహం పెట్టి చూద్దునుగదా!- ఒక్కసారి భూమీ-ఆకాశం గిర్రున తిరిగిపోతున్నట్టనిపించింది. కళ్లు చీకట్లు కమ్మాయి. కాళ్ళు పట్టు తప్పిపోయాయి. అంతవరకూ నేననుకుంటున్నవన్నీ గాలిగుమ్మటాల్లా పైకెగిరిపోయాయి. నా తలంపులన్నీ తలకిందులై పోయాయి.

ఇంతకూ ఆ యింట్లో యేం చూశాననుకున్నారు!- అప్పటికింకా ఆ యింట్లో ఇంకోరెవ్వరూ లేవలేదు. వాకిట్లో అత్తాకోడళ్లు మాత్రం అవుపించారు. కోడలేమో పల్లెత్తు మాటకూడా అనటంలేదు. కాని మధ్యమధ్య ఆమె అత్తవేపు చీపురు ఝాడిస్తూ వాళ్ళు చీరేస్తా నన్నట్టు గుడ్లురుముతూ చూస్తోంది. "ఖాగర్త, ఖబడార్" అంటున్నట్టు సైగలతో దాబులు కొడ్తోంది. ఆమె యెంత అణకువగలిగిన అమ్మాయనుకున్నానో-అంత రాకాసిపిల్లను కునే చేష్టలన్నీ చేస్తోందంటే నమ్మండి. ఒకోసారి కిక్కురుమనకుండానే అత్తపైని అపాదపహా చీపురుకట్టతో వడ్డిస్తోంది కూడాను:- ఇహ ఆమెగారి అదిరింపులూ-బెదిరింపులూ చెప్పడాని కలవిగాదంటే నమ్మండి. పాపం సిగ్గుపడి కుమిలిపోతున్న ఆ అత్తగారు వుండుండి వుండబట్టలేక ఒక్కసారి కోడల్ని గబగబా తిట్టేస్తోంది."—

శరత్ చంద్రుడి కథ కాస్తా పూర్తయింది. అంతవరకూ గోజాపువ్వుల్లా కిలకిలమని నవ్వుతూన్న కోడళ్ళ మొహాలన్నీ దీంతో వెలవెలమని కొయ్యబారిపోయాయి. రాచిప్ప మొహాలు పెట్టుకున్న అత్తలంతా ఆనందంతో పకపకలూ, వికవికలూ ప్రారంభించారు. ★